# సిద్దిపేట లోని శ్రీ సత్య సాయిబాబా దేవాలయం లో జరిగిన భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శతజయంతి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

- **సాక్షాత్తు భగవంతుని అవతారం సత్యసాయి బాబా గురించి మాట్లాడే అవకాశం దక్కడం నిజంగా నా అదృష్టం.**
- **శరీరం శాశ్వతం కాదు.. సేవ శాశ్వతం అంటూ చాటి చెప్పిన వ్యక్తి సత్య సాయి బాబా.**
- **- మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు**

**సిద్దిపేట పవర్ సిద్దిపేట బ్యూరో:**

సిద్దిపేట లోని శ్రీ సత్య సాయిబాబా దేవాలయం లో జరిగిన భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శతజయంతి ఉత్సవాల్లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు ఈ సందర్బంగా హరీష్ రావు మాట్లాడుతూభగ వాన్ శ్రీ సత్య సాయిబాబా శత జయంతి ఉత్స వాల సందర్బంగా శుభాకాంక్షలు తెలిపారు సాక్షాత్తు భగవంతుని అవతారం సత్యసాయి బాబా గురించి మాట్లాడే అవకాశం దక్కడం నిజంగా నా అదృష్టం. శరీరం శాశ్వతం కాదు.. సేవ శాశ్వతం అంటూ చాటి చెప్పిన వ్యక్తి సత్య సాయి బాబా. అని, ఆయన కులమ తాలను ప్రోత్సహించలేదు. పేద ధనిక వర్గాల ను విడమరిచి చూడలేదని అన్నారు
ఒకటే కులం అది మానవ కులం ఒకటే మతం అది ప్రేమను పంచే మతం అని అన్నారు ఒక్కరే దేవుడు అది సాయం చేసే వాడే దేవుడు అని అన్నారు . ఈ గొప్ప మాటలనే ఆచరిస్తూ తన ఆశ, శ్వాసగా జీవించారు.అందుకే రాష్ట్ర పతిగా పనిచేసే అందరి మన్ననలు పొందిన అబ్దుల్ కలాం లాంటి వారు కూడా బాబాను ఆచరించారు అని అన్నారు కెసిఆర్ గారితో కలసి నేను కూడా పుట్టపర్తి కి వెళ్లి సత్య సాయి బాబా ను దర్శించుకున్న మూడు రోజుల పాటు అక్కడే ఉండి వారి సేవల్లో ఉన్న వారు అందించే సేవలు చూసాం అని చెప్పారు
ఎంతో లక్షల మంది సేవల్లో పాల్గొన్నారు అని అన్నారు తమ ప్రతిభతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది అభిమానులను పొందిన సచిన్ టెండూల్కర్ సునీల్ గవాస్కర్ వంటి క్రికెటర్లు కూడా బాబాకు భక్తులుగా మారారు అని అన్నారు . 2011లో బాబా అస్తమించ డం వారి జీవితంలో ఒక సందర్భం మాత్రమే. కానీ నేటికీ వారి ఆశయాలు నలు దిశల అమలవుతూనే ఉన్నాయి అని చెప్పారు ఇంకా వందేళ్లయిన, వెయ్యేళ్లైన సత్యసాయి బాబా ఆశయాలు కొనసాగుతూనే ఉంటాయి అని అన్నారు అందుకు ఒక విషయం చెప్తా.. బాబా 80వ పుట్టినరోజున పుట్టపర్తిలో 10 లక్షల మంది వారిని దర్శించుకున్నారు.
నేడు వారు ప్రత్యక్షంగా లేకున్నా ఈ ప్రపం చవ్యాప్తంగా దాదాపు 10 కోట్ల మంది వారి శతజయంతి ఉత్సవాల్లో పాల్గొంటున్నారు. అని అన్నారు ఇంతకుమించిన నివాళి ఆ దైవ స్వరూపుడికి ఇంకేముంటుంది. పుట్ట పర్తిలో పుట్టిన సత్యసాయి సేవలు పుట్టప ర్తికే పరిమితం కాలేదు అని చెప్పారు 166 దేశాలలో దాదాపు 10 వేల సత్యసాయి సంస్థలు నిరంతరం మానవ సేవలో, ధర్మస్థా పనలో తరిస్తున్నాయి.
బాబా గాలి తగిలితే చాలు మా జన్మ ధన్యం అవుతుంది అని లక్షలాదిమంది వారు ఉన్న ప్పుడు వారి దర్శనం కోసం వెళ్లేవారు.
ఆయన మా పక్క నుంచి నడిస్తే చాలు ఆ శక్తు లన్నీ మమ్మల్ని తాకుతాయి అని విశ్వసించేవా రు. అని చెప్పారు నేడు ఆయన మహా సమాధి వద్దకు వెళ్లి రోజుల తరబడి అక్కడ ఉంటూ ప్ర శాంతమైన జీవనం గడిపే వాళ్ళ సంఖ్య లక్ష్యం లో ఉందంటే అతిశయోక్తి కాదు అని చెప్పారు ఆధ్యాత్మికత , ధర్మస్థాపన , నీతి బోధనకే వారు పరిమితం కాలేదు. సత్య సాయి యూనివర్సిటీ ని స్థాపించారు. సత్య సాయి మెడికల్ సైన్సెస్ విద్యాలయాలను ఏర్పాటు చేశారు.
నిరుపేద విద్యార్థులకు కడుపునిండా భోజనం పెట్టి మంచి చదువు చెప్పించి వారి భవిష్యత్తు ను బంగారు మయం చేశారు. సత్య సాయి బాబా సేవా సంస్థలు చేస్తున్న సేవలను చూసి సిద్దిపేట ఎమ్మెల్యేగా నేను కూడా ఈ సేవలను సిద్దిపేట ప్రజలకు అందించాలని అనుకున్నా ను.
సిద్దిపేట జిల్లాకు వారికీ ఎంతో అనుబంధం ఉంది.. గజ్వేల్ లో వారు త్రాగు నీటి సేవలు ఇచ్చారు సత్య సాయి సృజల పథకం ద్వారా త్రాగు నీరు ఇచ్చారని అన్నారు వారి అడుగు జాడల్లో మధుసూదన్ సాయి గారి ఆధ్వర్యం లో సిద్దిపేట లో విద్యా వైద్యం అందిస్తున్నారు... కొండపాక ఆనంద నిలయం రమణాచారి సహకారంతో గౌరవ కేసీఆర్ గారి సూచనల తో ఇక్కడ సత్యసాయి జూనియర్ కళాశాల, సత్యసాయి గుండె ఆసుపత్రిలను ఏర్పాటు చే సుకున్నాం. తెలంగాణలో ఏకైక చిన్న పిల్లల గుండె శస్త్ర చికిత్స ఆసుపత్రిని మన సిద్దిపేట పక్కనే ఏర్పాటు చేసుకున్నాం ఇతర రాష్ట్రాల నుంచి వందలాదిమంది ఇక్కడికి వచ్చి ఉచితంగా చికిత్స చేసుకుంటున్నారు. సత్య సాయి బాబా ఏనాడు కూడా తాను చేస్తున్న సేవల గురించి పబ్లిసిటీ చేసుకోలేదు. సేవ చేస్తూనే ముందుకు సాగారు... శతజయంతి ఉత్సవాలే కాదు 1000 సంవత్సరాల సహస్ర శతజయంతి ఉత్సవాలను జరుపుకోవడానికి అన్ని విధాల అర్హులు సత్య సాయి బాబా... సిద్దిపేట లో ఇంత ఘనంగా జరగడం చాలా సంతోషం గా ఉంది.. సిద్దిపేట సత్య సాయి





# సిద్దిపేట స్టేడియం నుండి.. జాతీయ క్రికెట్ స్టేడియం వరకు..

- **సిద్దిపేట క్రీడా హబ్ కి దక్కిన సార్ధకత...**
- **ఇలా సిద్దిపేట నుండి క్రీడాకారుడు ఎదిగినప్పడే చేసిన పనికి సార్థకత, చేసిన నాకు సంతృప్తి..**
- **బీసీసీఐ T20 కీ సిద్దిపేట క్రీడాకారుడు అర్ఫాజ్ అహ్మద్ ను అభినందించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**

**సిద్దిపేట పవర్ సిద్దిపేట బ్యూరో:**



ఈ నెల నవంబర్ 26 నుండి కలకత్తాలో జరిగే బీసీసీఐ సీనియర్ మెన్స్ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ (టీ 20) కోసం ఎచ్సీఏ టీమ్ కు సిద్దిపేట క్రికెట్ క్రీడాకారుడు అర్ఫాజ్ అహ్మద్( గోరు) ఎంపిక అయ్యాడు. క్రీడాకారుని ఎంపిక పట్ల మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అభినందించారు.ఈ సందర్బంగా మాట్లాడు తు సిద్దిపేట క్రికెట్ స్టేడియం ఫ్లడ్ లైట్స్ తో అద్భుతం గా అభివృద్ధి చేసాం మూడు సంవ త్సరాలు కెసిఆర్ క్రికెట్ ట్రోఫి పెట్టాం సిద్దిపేట గతం లో టి 20 మ్యాచ్ లు నిర్వహించాము.. అంటే క్రికెట్ స్టేడియం అభివృద్ధి జరిగింది కాబట్టి ఇక్కడ మ్యాచ్ నిర్వహించాము అని అన్నారు సిద్దిపేట క్రీడాకారులు సిద్దిపేట కె పరిమితం కాదు రాష్ట్ర, జాతీయ స్థాయి లో ఎదగాలనే తపన తోనే స్టేడియన్ని అభివృద్ధి చేసుకున్నామని, సిద్దిపేట స్టేడియం నుండి నేడు జాతీయ స్టేడియం లో ఆటడం అంటే ఒక ప్రజాప్రతినిధిగా ఎంతో సంతోషం గా ఉంది అని అన్నారు క్రీడాకారుడు అహ్మద్ ఎంపిక అంటే సిద్దిపేట క్రీడాకారులు ఎంపిక అయినంత సంతోషం గా ఇలా క్రీడాకారుడు ఎదిగినప్పుడే చేసిన పని కి ఎంతో సార్దకత.. ప్రజాప్రతినిధిగా సంతృప్తి ఉందని హరీష్ రావు అన్నారు.అహ్మద్ (గోరు) మరింత రాణించాలని భవిష్యత్ లో మరిన్ని జాతీయ

# చిన్నారుల హక్కులపై అవగాహన కల్పించాలి..

- **రాంగోపాల్ పేట లో ప్రపంచ బాలల హక్కుల దినోత్సవం...**

**సికింద్రాబాద్, నవంబర్ 23 ( సిద్దిపేట పవర్ ) :**




అప్స స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, సర్వ్ నీడీ సహకారంతో రాంగోపాల్ పేట డివిజన్‌లోని యూత్ హాస్టల్‌లో ప్రపంచ బాలల హక్కుల దినోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. అప్స సంస్థ పని చేస్తున్న 30 బస్తీలలోని బాలబాలి కలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. యూత్ హాస్టల్ ప్రాంగణం పిల్లల ఆటలు, పాటలు, నృత్య ప్రదర్శనలతో కాసేపు సందడిగా మారింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఫోరమ్ ఫర్ బెట్టర్ హైదరాబాద్ వ్య వస్థాపకుడు వేదకుమార్ మాట్లాడుతూ... బస్తీల పిల్లలను ఒకే వేదిక పైకి తీసుకురావ డంతో పాటు, వారి హక్కులపై అవగాహన కల్పించడం, ప్రతిభ కనబరిచిన చిన్నారులను సన్మానించడం అప్స్ సంస్థ చేస్తున్న ప్రశంస నీయ సేవ అని పేర్కొన్నారు.తరువాత సర్వ్ నీడీ వ్యవస్థాపకుడు డాక్టర్ గౌతమ్ కుమార్ మాట్లాడుతూ...ప్రతి చిన్నారి చిన్నప్పటి నుంచే సేవాభావం పెంపొందించుకోవాలని సూచించారు. తమ సంస్థ అన్నదాత ప్రాజెక్ట్ ద్వారా ప్రతిరోజూ 2,000 మందికి ఉచిత భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. నిరాశ్రయ వృద్ధులకు రగ్గులు, దుస్తులు పంపిణీతో పాటు వృద్ధాశ్రమం, ఉచిత భోజన సదుపాయం అందిస్తున్నట్లు చెప్పారు. తల్లిదండ్రులు లేని చిన్నారులకు ఆశ్రమం, విద్య, వైద్యం అంది స్తున్నామని తెలిపారు. అప్స కోఆర్డినేటర్ బస






# ఇందిరమ్మ చీరల పంపిణి...


- **మహిళాభివృద్ధికి పెద్దపీట వేసిన ప్రజా ప్రభుత్వం...**
- **మహిళల ఆత్మగౌరవమే. తమకు ప్రధానం...**
- **ఎమ్మెల్యే రోహిత్ రావు...**

**మెదక్ (సిద్దిపేట పవర్) ప్రతినిధి**



మెదక్ నియోజకవర్గ వ్యాప్తంగా పాపన్నపేట, మెదక్ మండలం పాతూరు, రామాయంపేట పరిధిలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మెదక్ నియోజకవర్గ వ్యాప్తంగా అట్టహా సంగా ఇందిరమ్మ చీరల పంపిణీ.చేసారు. మహిళాభివృద్ధికి పెద్దపీట వేసిన ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా ముందుకు పోతున్నామని మెదక్ నియోజకవర్గ శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు. పాపన్నపేట మండల కేంద్రంలోని , మెదక్ మండలం పాతూరులో, రామాయణపేట లో సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధు లతో కలిసి. ఎమ్మెల్యే మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక చేయూతనిస్తూ వారిని ఉన్నత స్థానంలో నిలుపుతామని. మహిళా సంఘాలు నిర్ణయించిన మోడల్ చీరలను పంపిణీకి ఎంపిక చేశామని తెలిపారు. మహిళల ఆత్మగౌరవమే తమకు ప్రధానమ ని చెప్పారు. కోటి మంది మహిళలను కోటీ శ్వరులు చేయాలని లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు. గ్రామ, మండల సమాఖ్య బాధ్యులు చీరల పంపిణీ బాధ్యతను తీసుకొని ప్రతి మహిళకూ చీరలు అందేలా చూడాలని అన్నారు మహిళలు ఐక్యంగా ఉండాలనే సందేశంతో చీరలు పంపిణీ చే స్తున్నట్లు తెలిపారు. మహిళలకు ఎటువంటి సమస్యలున్నా పరిష్కరించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని అన్నారు.మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలనే ఉద్దేశంతో వడ్డీ లేని రుణాలకు సంబంధించిన వడ్డీని బ్యాంకులకు ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. రైస్ మిల్లులు, సోలార్ ప్లాంట్లు, క్యాంటీన్లు, పెట్రోల్ బంకుల ఏర్పాటు, బస్సుల కొనుగోలు వంటి వ్యాపారంలో మహిళా సంఘాలకు ప్రభుత్వం తోడ్పాటు నిస్తూ వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూస్తోందని అన్నారు. రైతులు పండించిన వరిని బోనస్ ఇచ్చి మరి కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయకుండా ఇక్కడే బియ్యం చేసి పౌరసరఫరాల శాఖ చౌక ధర దుకాణాల ద్వారా నిరుపేదలకు ఒకరికి 6 కిలోల చొప్పున ఉచితంగా సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని, ఈ ఘనత ప్రజా ప్రభుత్వాని కే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరు లు పాల్గొన్నారు..





# ఎలక్షన్ రెడ్డి నూతన గృహ ప్రవేశం...

- **చిన్నారుల సారీ పంక్షన్...**
- **ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి..**

**మెదక్ (సిద్దిపేట పవర్) ప్రతినిధి**

మెదక్ మండలం రాజ్ పల్లి గ్రామ బిఆర్ఎస్ నాయకులు ఎలక్షన్ రెడ్డి నూతన గృహప్రవేశం కార్యక్రమానికి ఆదివారం మాజీ డిప్యూటీ స్పీకర్ మెదక్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు యం.పద్మ దేవేందర్ రెడ్డి హాజరయ్యారు.అనంతరం వారి కుమార్తెల సారీ ఫంక్షన్‌లో పాల్గొని చి న్నారులను ఆశీర్వదించి, కుటుంబ సభ్యుల కు శుభాకాంక్షలు తెలియజేశారు.వీరి వెంట మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్,మాజీ ఎంపీపీ కొత్తపల్లి.కిష్టయ్య,మాజీ వైస్ ఎంపీపీ మార్గం.ఆంజనేయులు, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,నా యకులు యాదగిరి,దోతి.నారాయణ, శ్రీధర్ రెడ్డి,లక్ష్మీనారాయణ,జహంగీర్, తదితరులు పాల్గొన్నారు...

# పైసా వసూల్ థాయ్ బజార్ వారాంతపు సంతలో అభివృద్ధి శూన్యం కనీస వసతులు లేక ప్రజల అవస్థలు

**సిద్దిపేట పవర్ మిరుదొడ్డి. నవంబర్ 23**

సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం మిరు దొడ్డి మండల కేంద్రంలో వారాంతపు సొంత ఆదివారం రోజున జరుగుతుంది ఈ సంతకు చుట్టుపక్కల గ్రామాల నుంచి భారీ సంఖ్యలో కొనుగోలుదారులు అమ్మకం దారులు వస్తూ ఉంటారు పేరుకే సొంత కనీస వసతులు లేని సంత పైసా వసూల్ థాయ్ బజార్ ఫుల్ ఆదివారం రోజున సంత ప్రారంభమైనప్పటి నుంచి మొదలుకుంటే చిరు వ్యాపారులైన వ్యాపారస్తులు తాము సంతకు తెచ్చిన కూర గాయలను అమ్ముకోవడానికి నానా కష్టాలు పడాల్సిన దుస్థితి ఈ సంతలో నెలకొంది అని అమ్మకం దారులు కొనుగోలుదారులకు ముఖ్యంగా ఈ మహిళలకు మూత్రశాలలు లేవని ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టు కున్న వినిపించుకున్న పాపాన పోలేదు అని వ్యాపారస్తులు కొనుగోలుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సంత మొదలై నుంచి మొదలుకుంటే సంత అయిపోయేదాకా మహిళా వ్యాపారస్తులు ఊపిరి బిగ పట్టుకొ ని ఉండాల్సిన పరిస్థితి మిరుదొడ్డి సంతలో నెలకొంది కొనుగోలుదారులు ఈ సంతకు ఎక్కువ గా వస్తుండడంతో సంత కూడా చిన్నగా ఉండడం వలన వ్యాపారస్తులకు ఇబ్బందిగా ఉందని ఆవేదన చెందుతున్నారు.
మిరుదొడ్డి లో ఆదివారం సంతలో కనీస వసతులు లేవని మహిళా వ్యాపారస్తులు కొను గోలుదారులు అధికారులకు ఎన్నిసార్లు తమ గూడును పత్రిక రూపంలో గానీ ప్రత్యక్షంగా గాని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఎవరు పట్టించుకున్న పాపాన పోలేదు అని వ్యాపార స్తులు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు.
మిరుదొడ్డి వారాంతపు సంత రోజున ప్రధాన రహదారి అయినటువంటి దుబ్బాక మిరుదొడ్డి సిద్దిపేట గజ్వేల్ సికింద్రాబాద్ వంటి రహదారి పైన ట్రాఫిక్ భారీగా వ్య వహరించడం వలన అనేకమైన ట్రాఫిక్ సమస్య ఉందని ఎన్నిసార్లు అధికారులకు చెప్పిన పట్టించుకున్న నాధుడే కరువయ్యా రని మిరుదొడ్డి మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా ట్రాఫిక్ సమస్యను సంతలో ఉండే మూత్రశాల సమస్యలను తీర్చాలని ఎన్నిసార్లు చెప్పినా వినిపించుకున్న పాపాన పోలేదు అని చిరు వ్యాపారుల దగ్గర పైసా వసూల్ థాయ్ బజార్ మాత్రం బరాబర్ వసూలు చేస్తాం అని అధికారులు అంటున్నారని వ్యాపార స్తులు తమ ఆవేదన వెలివించుకున్నారు.
స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ రిలీజ్ అయిన నేపథ్యంలో ఇప్పటికైనా మిరుదొడ్డి మండల కేంద్రానికి సర్పంచ్ బరిలో ఎవరైతే ఉంటారో వారు గ్రామ అభివృద్ధికి నిత్యం కృషి చేసే వ్యక్తులు మాత్రమే మిరుదొడ్డి గ్రామ సర్పంచిగా పోటీ చేయవలసిందిగా మిరుదొడ్డి గ్రామ ప్రజలు ముక్తకంఠంగా చె



బుతున్నారు. మీ సొంత ప్రయోజనం కోసం సర్పంచి కాదు మిరుదొడ్డి గ్రామ అభివృద్ధి దేయంగా పనిచేసే వ్యక్తి సర్పంచి కావాలని మిరుదొడ్డి గ్రామ ప్రజలు కోరుకుంటున్నా రు మీరు దొడ్డి గ్రామ అభివృద్ధికి పాటుపడే వ్యక్తి మాత్రమే సర్పంచ్ బరిలో ముందుకు రావాలని ప్రజలతో మమేకమై ప్రజల కష్టసు ఖాల్లో ఎప్పటికప్పుడు దగ్గరుండి ఆ సమస్య ను తీర్చే నాయకుడు మిరుదొడ్డి గ్రామానికి సర్పంచ్ కావాలి. కానీ సొంత ప్రయోజనాల కోసం మీరు దొడ్డి గ్రామంలో సర్పంచ్ గా గెలిచి గెలిచిన తర్వాత సిద్దిపేట హైదరాబాద్ వంటి నగరాల్లో నివసించే వ్యక్తులు మా గ్రా మానికి సర్పంచ్ అవసరం లేదు అని మీరు దొడ్డి గ్రామ ప్రజలు ముక్తకంఠంగా గ్రామ అభివృద్ధికి నిత్యం పాటుపడే వ్యక్తి మాత్రమే మీరు దొడ్డి గ్రామంలో ఉంటూ ప్రజల సమ స్యలు తీర్చే నాయకుడే మిరుదొడ్డి సర్పంచి బరిలో ఉండాలని మిరుదొడ్డి గ్రామ ప్రజలు ముక్తకంఠంగా చెబుతున్నారు.